

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు 8




# ప్రచారానికి తెర

**సభలు, ర్యాలీలు, రోడ్డు షోలు బంద్**
**గెలుపు కోసం ఎవరి వ్యూహం వారిదే**
**నల్గొండ మేయర్ స్థానానికి ద్విముఖ పోటీ**



**నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మైకుల ప్రచారానికి తెరపడింది. ఐదు రోజుల పాటు ప్రచారాన్ని అభ్యర్థులు నువ్వా నేనా అన్న చందంగా సభలు, ర్యాలీలు, రోడ్డుషోలు నిర్వహించేందుకు మంత్రుల నుండి నిర్వహించారు. ప్రచారానికి నేటితో తెరపడడంతో అభ్యర్థులు ఎవరికి వారు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అధికార కాంగ్రెస్ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలను మున్సిపల్ ప్రచార రంగంలోకి తీసుకురాగా, టిఆర్ఎస్ కూడా మాజీ మంత్రులు, ప్రస్తుత శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి, కేటీఆర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగవత్, నల్ల మల్ల యాదవులు పెద్ద ఎత్తున మున్సిపల్ ఎన్నికల్లో ర్యాలీలు, రోడ్డు షోలు, సమావేశాలు నిర్వహించారు. అదేవిధంగా బిజెపి నాయకులు కూడా కీలక నేతలను రంగంలోకి దింపి సభలు నిర్వహించారు. ఏదేమైనప్పటికీ నల్గొండ ఉమ్మడి జిల్లాలో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీజేపీ పార్టీలు పోటాపోటీగా హోరాహోరీగా ప్రచారాలు నిర్వహించి తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. నూతనంగా ఏర్పడిన నల్గొండ మేయర్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. 48 వార్డుల్లో ప్రచారాలు హోరా హెూరిగా సాగించిన టిఆర్ఎస్ కూడా అదే స్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. నల్గొండ మేయర్ స్థానానికి కాంగ్రెస్, పార్టీలు దక్కించుకునేందుకు పెద్ద ఎత్తున ఇంటింటికి తిరిగి ఓటర్లను తమ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ మేయర్ స్థానంతో పాటు , మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల,చండూర్ మున్సిపాలిటీలలో మొత్తం 162వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా సూర్యాపేట (మిగతావార్త 2వ పేజీలో )

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి


**ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో ఈ నెల 11న జరుగు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి మున్సిపాలిటీ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్పవార్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని వి.సి. హాల్ నందు జిల్లా ఎస్పీ, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వెబ్ ఎక్స్ ద్వారా వీడియో కాన్ఫిరెన్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటల్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సంబంధించి ప్రతి మున్సిపల్ కేంద్రంలో జోనల్ ఆఫీసర్, ఆర్వో ల వారిగా డి.ఆర్.సి.కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇట్టి కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు మంచి నీటి సౌకర్యం, భోజన ఏర్పాట్లు (మిగతావార్త 2వ పేజీలో )

## పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ప్రతినిధి మేజర్ న్యూస్:** సోమవారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు.వృద్ధులు, వికలాంగులు,గర్భిణీలు వంటి ప్రత్యేక వర్గాల ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. కౌంటింగ్ హాలులో టేబుల్ ఏర్పాటు,కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు,భద్రత చర్యలు, త్రాగునీరు కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు,బ్యారికేడ్లు వంటి భద్రతాచర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అధికారులంతా బాధ్యతతో పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో లు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ సురేష్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలి

**ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా , ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం అయన అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.సోమవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ,వి ఎస్ టి బృందాలు చురుకుగా పనిచేయాలని, ఎక్కడ బహిరంగ సభ లు, సమావేశాలు నిర్వహించకుండా చూడాలని చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ మెటీరియల్ చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ సిబ్బందికి అందించాలని, పిఓలు పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు కమ్యూనికేషన్ ప్లాను రూపొందించాలని చెప్పారు. పిఓ డైరీ, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ మెటీరియల్‌ను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని చెప్పారు. బ్యాలెట్ పేపర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మంగళవారం రిటర్నింగ్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, వార్డ్ ఆఫీసర్లు వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తిరిగి చూసుకోవాలని, మోడల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఫోటోలు పంపించాలని, ఓటర్లు ఓటు వేసేందుకు రూపొందించిన అవగాహన ఆడియో ను అన్ని మున్సిపాలిటీల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని చెప్పారు.మున్సిపల్ ఎన్నికల జిల్లా సాదిరణ పరిశీలకులు జి. రమేష్ మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ పూర్తిగా తనిఖీ చేసుకొని సిబ్బందికి ఇవ్వాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు సంబంధిత పోలింగ్ కేంద్రానివో,కాదో సరైన బ్యాలెట్ వెళ్తున్నది లేనిది ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలని, ఎక్కడైనా ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయనట్లయితే వెంటనే పంపిణీ చేయాలని ,ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను మరోసారి తనిఖీ చేయాలని, ఎన్నికల్లో 90% ఓటింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు మాట్లాడారు.

# మున్సిపల్ ఎన్నికలకు 475 పోలింగ్ కేంద్రాలు

**పీవోలు 571, ఏపీవోలు 1731, మొత్తం సిబ్బంది 2855 విధి నిర్వహణ**

**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది చివరి ర్యాండమైజేషన్**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది చివరి ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్టీ సంచాలకులు జి .రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ, నందికొండ, హాలియా, దేవరకొండ, చండూరు, చిట్యాల, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు గాను మొత్తం 475 పోలింగ్ కేంద్రాలలో 20% రిజర్వ్ కలుపుకొని పోలింగ్ సిబ్బందిని కేటాయిస్తూ ర్యాండమైజేషన్ చేయడం జరిగింది. 571 మంది



పీవోలు, 571 మంది ఏపీవోలు, 1713 మంది ఓపిఓలు మొత్తం 2855 మంది సిబ్బందికి ఈ ర్యాండమైజేషన్ లో పోలింగ్ విధులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి ఆడాన్సపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత వారసులదే

## ఎస్పీ నరసింహ

**సూర్యా పేట క్రైమ్, మేజర్ న్యూస్:** పోలీసు ప్రజావాణి( పోలీస్ గ్రీవెన్స్ డే /)కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ కార్యాలయం నందు మాట్లా డుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించి. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని . బాధితులకు భరోసా కల్పించారు.. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ పిల్లలపై వారసుల బాధ్యత అని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదడ్రులను విస్మరించునట్లు, పిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా. ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భ



యంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను, కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా, ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ నరసింహా ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** ఈ నెల 11న జరుగు హుజుర్నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించి తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్, టాయిలెట్స్, త్రాగునీరు, భోజనం, ఏర్పాట్లు చేయించాలని సిబ్బందిని, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు తరలించుటకు ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని, బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో తనిఖీ చేసి సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తదుపరి స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ను సందర్శించి విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు, విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషర్ శ్రీనివాస్, తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కట్టంగూర్, మేజర్ న్యూస్:** కట్టంగూరు మండలంలోని ఈదులూరు గ్రామ పంచాయతీ లో వాటర్ పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్న బందెల పురుషోత్తం ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులుఆయన కుటుంబానికి 45వేల రూపాయలఆర్థిక సహాయాన్ని అందజేశారు. 40ఏళ్లపాటు గ్రామానికి ఆయన వాటర్ పంప్ ఆపరేటర్ గా సేవలందించారని కొనియాడారు. దాసరి యాదగిరి ,బల్గూరి రామలింగం, నిమ్మనగోటి యాదయ్య , గాజుల నర్సింహా,దాసరి శ్రీను ఉన్నారు.

## ఇంటింటికి తిరుగుతూ ప్రచారం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా సోమవారం రోజున యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలలో 8వ వార్డు నుండి బిఎస్పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాకూరి లావణ్య గెలుపు కోసం తెలంగాణ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేయడం జరిగినది. ఇట్టిస్త్రజ. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్నునర్సయ్య, తూముల సదానంద, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గంధ మల్ల లింగస్వామి, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు జేరుపోతుల సదానందం, తెలంగాణ అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ నాయకులు తాళ్లపల్లి ఐలయ్య, హనుమకొండ జిల్లా నాయకులు శివరాత్రి సత్యమ్మ, ఇరుగనిండ్ల నవనీత వాకిటి లావణ్య, శివరాత్రి జ్యోతిక, ములుగోజు వసంత, బడుగు పార్వతమ్మ, శివరాత్రి అఖిల తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పట్టించుకున్న మహిళ ,కుమార్తె కుమారుడు దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండల పరిధిలోని హోమంతల పెల్లిలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ తగాదాలతో శిరీష అనే మహిళ ఒంటిపై పెట్రోల్ వేసుకొని నిప్పంటిచ్చుకుంది. గ్రామానికి చెందిన జబ్బు .శిరీష ఆమె భర్త సీనయ్య యాదవ్ నివాసం ఉంటున్నారు. వీరికి రెండేళ్ల కుమారుడు, ఎనిమినెల కుమార్తె ఉన్నారు.. ఇంట్లో గొడవల కారణంగా మనస్థాపానికి గురైన శిరీష సోమవారం తనపై తన ఇద్దరు పిల్లలపై పెట్రోల్ వేసుకొని నిప్పట్టించుకుంది. మంటలు వ్యాప్తించడంతో లోపల నుండి కేకలు వినిపించాయి. వెంటనే అప్రపత్తమైన స్థానికులు ఇంట్లో ప్రవేశించి మంటలను ఆర్పివేశారు. తీవ్రంగా గాయపడిన శిరీషను పిల్లలను వెంటనే దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోనే అపోలో ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు తండ్రి గొడ్డటి. లాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్సై ముత్యాల. రామ్మూర్తి తెలిపారు.

## ప్రచారానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలో 48 వార్డులు, తిరుమలగిరి 15 వార్డులు, కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులు, హుజూర్నగర్ 28, నేరేడుచర్ల 15, భువనగిరి 35, ఆలేరు 12, మోత్కూరు 12, యాదగిరిగుట్ట 12, భూధాన్ పోచంపల్లి 13, చౌటుప్పల్ 20 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటు ప్రచారాన్ని నువ్వా నేనా అన్న చందంగా సభలు, ర్యాలీలు, రోడ్ షో లు నిర్వహించి తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే పేద ప్రజలకు మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్తుండగా, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గతంలో కంటే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని నాయకులు పేర్కొంటున్నారు. మున్సిపల్ ఎన్నికలు 11వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి రమేష్లు పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని అలాగే పోలింగ్ రోజు కూడ సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్, సిబ్బంది పోలింగ్ కేంద్రానికి ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే వెళ్లాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి టీం సభ్యులు చురుకుగా ఉండి డబ్బు, మద్యం పంపిణీ జరిగితే చర్యలు తీసుకోవాలని, సోమవారంసాయంత్రం 5 గంటల నుండి ప్రచారం బంద్ చేయాలని అలాగే మున్సిపల్ ఏరియాలో సాయంత్రం 5 గంటల నుండి 11 తారీకు పోలింగ్ ముగిసే వరకు మద్యం షాపులు బంద్ చేయించాలని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యా లెట్ బాక్స్లను డిజిటి వాహనంలో ముందు, వెనుక ఎస్కార్ట్ వాహనాలతో మాత్రమే స్ట్రాంగ్ రూములకు తరలించాలని, మిగిలిన బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా కవర్లో పెట్టి సీల్ వేయాలని, పోస్టల్ బ్యాలెట్ పేపర్లను వార్డుల వారిగా విభజించి కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేయాలని, నిబంధనలు అతిక్రమించే సిబ్బందిపై ఎన్నికల సంఘంనిబంధన ప్రకారం చర్యలు తీసుకొబడతాయి కావున ఎన్నికల సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేసి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను దిగ్విజయంగా, విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కె సీతా రామా రావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిపిఓ నారాయణరెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, బీసీ సంక్షేమ అధికారి నరసింహ, సి సెక్షన్ సూపర్డెంట్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి మెదడును పరిశీలించి.. పాఠాలు బోధించి..!

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**



జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ సరంపేట గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ ఉన్న చిన్నారులతో ఆప్యాయంగా కాసేపు ముచ్చటించి చిన్నారులకు వర్ణ మాలనేర్పించారు. పిల్లలతో మాట్లాడి చదువు పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకొని, అక్షరాలు--సంఖ్యలు చెప్పిస్తూ ప్రోత్సహించారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, పోష ణాహార వివరాలు, హాజరు పరిస్థితి తదితర అంశాలపై ఆయన పరిశీలిం చారు. మండలంలో ప్రభుత్వ అంగన్వాడి భవనాలు ఉండి టాయ ిలెట్ లేని వాటి వివరాలను ప్రపోజల్ పంపించాలని అధికారులను ఆయన ఆదేశిం చారు. పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని , వారికిఅవసరమైన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య , స్థానిక సర్పంచ్ నక్క రాములమ్మ, సిపిడిఓ సక్కు బాయి ,మునుగోడు సిడిపీవో , పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉన్నారు.

# మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

**మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి**
**బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళన**
**300 మంది విద్యార్థుల ఆధ్వర్యంలో**
**ఎగ్జామినేషన్ బ్రాంచ్ ముట్టడి**

**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్:** పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సోమవారం నాడు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌ను బిఆర్ఎస్వి నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌కు తాళం వేసి సుమారు మూ డు గంటల పాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.పరీక్ష వాయి దా వేయాలంటే ఓటర్ స్లిప్పులు తీసుకొని రావాలని యూనివర్సిటీ అధికారు లు చెప్పడంతో వాగ్వాదం ముదిరింది.విద్యార్థులకు సమాధానం చెప్పకుం డా కంట్రోల్ ఇక్కడ్నుంచి వెళ్లిపోయాడు. యూనివర్సిటీ అధికారులు తాళం తీస్తుండగా అడ్డుకున్న విద్యార్థులకు యాజమాన్యానికి మధ్య ఘర్షణవాతావరణం తలెత్తుతుంది. మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎలక్షన్ల నేపథ్యంలో విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని, పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడంలేదని యూనివర్సిటీ బిఆర్ఎస్వి అధ్యక్షుడు పత్రికా విలేకరులతో వాడపల్లి నవీన్ మాట్లాడుతూ సిలబస్ పూర్తి కాలేదని, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వెంటనే పరీక్షలను వాయిదా వేయాలని, లేకపోతే ఆందోళన లను మరింత ఉధృతం చేస్తామని బిఆర్ఎస్వి నాయకులు హెచ్చరించారు.ఈ ఆందోళన కార్యక్ర మంలో యూనివర్సిటీ విద్యార్థిని,



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**సంస్థాన్ నారాయణపురం. మేజర్ న్యూస్:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం అర్ధ రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగాబద్దుల పెద్ద పెంటయ్య ఇల్లు పూర్తిగాఅగ్నికిఆహుతైంది. పెంటయ్య కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా అర్ధరాత్రి ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ వల్ల మంటలు వేగంగా వ్యాపించడంతో గమనించిన బాధితులు ప్రాణభ యంతో బయటకు పరుగులు తీశారు. స్థానిక కాలనీ యువకులు వెంటనే స్పందించి, ప్రాణాలకు తెగించి సాహసోపేతంగా మంటలను ఆర్పివేశారు. వారి సమయస్ఫూర్తి వల్ల పక్కనే ఉన్న ఇతర ఇళ్లకు మంటలు వ్యాపించ కుండా నివారించగలిగారు.ఈ ప్రమాదంలో ఇంట్లోని బీరువాలో భద్ర పరుచుకున్న రూ. 60 వేల నగదు, రెండు తులాల బంగారంతో పాటు,భూ మి పట్టా కాగితాలు, బట్టలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలి బూడిద య్యాయి. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, నష్టపరిహారం అందించి ఆస రాగా నిలవాలని బాధితుడు పెంటయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు.

## కురంపల్లి పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

### సిబ్బంది నిరంతరం వైద్య సేవలు అందించాలి:డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్



**చింతపల్లి, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పుట్ల .శ్రీనివాస్ కురంపల్లి పల్లె దవాఖాన ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.వాక్సిన్ రిజిస్టర్,మందుల నిల్వలను పరిశీలించారు.. సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారినైనా సహిం చేది లేదని హెచ్చరించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డా.వంశీకృష్ణ ,సూపర్వైజర్లు పద్మ, ఏఎన్ఎం లు జయమ్మ,గాయత్రి,రవికిరణ్ సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చింతపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** దేవరకొండ మున్సిపాలిటీ ఎలక్షన్ ప్రచారం లో భాగంగా 20 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పున్న. శైలజ-వెంకటేశ్వర్లు గెలుపునకు మద్దతుగా మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల. సుమిత రఘుమారెడ్డి,కాంగ్రెస్ పార్టీరాష్ట్రనాయకులు, కర్మన్ ఘాట్ ధ్యానఆంజనేయ స్వామి గుడి మాజీ చైర్మన్ నల్ల .రఘుమా రెడ్డి ఈ వార్డు లో ఇంటింటి కి వెళ్లి పున్న శైలజ హస్తం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.అధికార పార్టీ తోనే. అభివృద్ధి సాధ్యమని అన్నారు.శైలజ ని చైర్మన్ చేసుకుంటే దేవరకొండ నూ సుందరికరణంగా తీర్చిదిద్ది, మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తారని హామీ ఇచ్చారు. ఈ రెండు రోజులు గెలుపునకు కీలకమని కార్యకర్తలు కష్టపడి పున్న శైలజ-వెంకటేశ్వర్లు ని భారీ మెజార్టీ తో గెలిపిచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల. వెంకటయ్య గౌడ్ . నల్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో ఈడి అధికారులు ఆకస్మిక దాడులు

### వ్యాపారవేత్త నీల సత్యనారాయణకు సంబంధించిన ఆరు చోట్ల సోదాలు



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడ పట్టణంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త నీలా సత్యనారాయణ కు సంబంధించిన ఆరు చోట్ల ఏకకాలంలో ఆకస్మిక దాడులను నిర్వహించారు. సత్యనారాయణ ఇంట్లో, రైస్ మిల్లులో, మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో, బంధువుల ఇళ్లలో మొత్తం ఆరు చోట్ల దాడులు నిర్వహిస్తున్నారు. సందర్భం గా క్షుణంగా శోధాలు జరుపుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని, సిఎంఆర్ బియ్యం ఎగవేత తో పాటు, నిబంధనకు విరుద్ధంగా బ్యాంకుల నుంచి పొందిన రుణాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది.దీనిపై ఈడి అధికారులను వివరణ అడగ్గా సోదరులు పూర్తి అయిన తర్వాత వివరాలుచెప్తామని తెలిపారు.ఏదేమైనా కోదాడలోఈడి అధికారులు సోదాలు చేయడం మొదటిసారి కావడంతో చర్చనీయం గా మారింది

## ఆర్డీవో కి వినతి పత్రం అందజేత

**రామన్నపేట, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం దుబ్బాక గ్రామ ప్రజలు రాజకీయాలకు అతీతంగా మూకుమ్మడిగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు, గ్రామానికి సంబంధించిన సర్వేనెంబర్ 331 లో గల స్థలాలు నిర్మాణపు ఇండ్లు ప్రొవిటేట్లో పడడం జరిగింది గత 150 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నాం పై చదువులకు వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకులో రుణాలు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది బ్యాంకు లో మ్యాటిగే షన్ చేయబడినవి, ప్రైవేటు బ్యాంకులలో తీసుకున్న లోన్ రుణాలు చెల్లించి మా యొక్క ఇండ్లపై ఉన్నటువంటి మాటిగేషన్ తొలగించలేక పోతున్నరూ, అట్టి ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్నాం అంటూ గ్రామ ప్రజలు అఖిలపక్షాల ఆధ్వర్యంలో ముకుమ్మడిగా ఇండ్లను ప్రొవిటేడ్ల నుండి తీసివేయాల్సిందిగా వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది, ఇదే సందర్భంగా రామన్నపేట తహసిల్దార్ కి కూడా వినతి పత్రం అందజేశారు, ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు, సర్పంచ్ గట్టు నరసింహ ,ఉపసర్పంచ్ గుండాల రమేష్ ,మాజీ ఎంపీపీ నీలా దయాకర్ ,మాజీ సర్పంచ్ గుండాల నరసింహ, మాజీ ఉపసర్పంచ్ మేడి గణేష్ ,నాయకులు క్యాస వీరస్వామి, గుండాల సతీష్, గుండాల రమేష్ ,గుండాల రాంబాబు, పుట్టల స్వామి, కంబాలపల్లి ధనం జయ, నీల శంకరయ్య, మేకల కృష్ణ, జడల శాంతి ,మసూద,పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ కార్మికుల మెడకు ఉరితాళ్ళు

### 12న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** కార్మికుల మెడలకు ఉరితాడులా మారిన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకమంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోరుతూ రామన్నపేట సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లేశం మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధిం చుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కార్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేగతనంతో ఎక్కువ పని చేయించుకుని వారానికి 72 గంటల పనిని ముందుకు తీసుకొస్తూ హక్కులు అణిచివేయబడుతున్నాయన్నారు. కార్మికులు హక్కుల పరిరక్షణ కోసం యాజమాన్యాల వేధింపులను అరికట్టడం కోసం యూనియన్ గా ఏర్పడే పరిస్థితి లేకుండా నూతన లేబర్ కోడ్స్ ఉన్నాయని. కార్మికుల హక్కుల్ని కళ రాస్తూ కార్పొరేట్లకు ఎర్రతి వాచీ పరిచే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నియంతృత్వ పోకడపై సంఘటిత అసంఘటిత కార్మికులు మిలితమై పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. అన్ని రంగాల కార్మికులు 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షుడు జరిగిన ఈ సదస్సులో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల బిక్షం, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షుడు పల్లె సత్యం,జినుక లింగయ్య,గోగు మహేష్, చిత్ర కంటి శోభ, పుట్టల నాగరాజు,నల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

నేను అనగా మెరుగు పాండురంగం తండ్రి బాలరాజు భువనగిరి యాదాద్రి జిల్లా. వలిగొండ మండలం నర్సాపురం గ్రామం తెలియజేయునది ఏమనగా హైదరాబాదు నుండి నర్సాపురం గ్రామానికి వచ్చే ప్రయాణంలో నాయక్క డాక్యుమెంట్ ఒరిజినల్ పోయినది. గ్రామం మీర్ పేట్ మండలం సరూర్ నగర్ సర్వేనెంబర్ 39 ప్లాట్ నెంబర్ 729/1 కలదు.నా డాక్యుమెంట్ దొరికినవారు నాకు ఇవ్వగలరని మనవి నాయొక్క ఫోన్ నెంబర్.7673909009 కు సమాచారం ఇవ్వగలరని మనవి.

# ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, శ్రీ భ్రమరాంబ మల్లి కార్జున స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం దిష్టికుంభం , స్వామివారి కళ్యాణం అనంతరం సూర్యుని ఎదుర్కోలు, బలిహారం అగ్నిగుండం తొక్కుట ,ఎల్లమ్మకు పుట్ట కమ్ముట కార్యక్రమాలునిర్వహించారు .మధ్యాహ్నం బండ్ల బోనాలు, సాయం త్రం పుట్ట బంగారం తెచ్చుట, రాత్రి మల్లన్న స్వామి చరిత్ర భాగవతం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని దాత వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్టిఐ కమిషనర్...**

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న



నాయక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప,ఉపసర్పంచ్ హేమలత సాయి మల్లేష్, పూజారి శిగమూగే మల్లయ్య ,గుడి పంతులు బ్రహ్మయ్య, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు  మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, శ్రీనివాస్, గుండెబోయిన మల్లేశం ,ఐలేష్, శివలింగం ,గుండెబోయిన భరత్, రాజు, డాక్టర్ బాలయ్య, కసిర బోయిన చంద్రయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలను అభినందించిన గోలి పింగల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2025 -06 సీఎం కప్ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వార గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల నైపుణ్యం,ప్రతిభను వెలుగులోకి తీసుకరావడానికి సీఎం కప్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సీఎం కప్ టోర్నమెంట్ ద్వారా 46 రకాల క్రీడాంశాలలో విద్యార్థులకు మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలలో పోటీలను నిర్వహించి,ఇందులో అత్యుత్తమ క్రీడాకారులను గుర్తించి వారిని 2036 ఒలంపిక్ లక్ష్యంగా తర్ఫీదును ఇచ్చే మహత్కర కార్యాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు  భువనగిరి లో జరిగిన పోటిలలో గెలిచి,రాష్ట్ర స్థాయి కి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేసి విజేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటీసీ మన్నె బాలరాజు,మండల కోఆప్షన్ మాజీ సబ్యులు ఎండీ అక్బర్,పింగల్ అన్న సేవాదల్ గౌరవ అద్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ ,పింగల్ అన్న సేవాదల్ అద్యక్షులు ఎండీ మెయిన్, ఉపాధ్యక్షులు తుమ్మల నరసింహ రెడ్డి, నాగరాజు,ఎండీ అస్లం, పొట్ట శరత్, బింగి చంద్రశేఖర్ యాదవ్ భరత్,తదితరులు పాల్గోన్నారు .

## బిజెపి అభ్యర్థులను గెలిపించాలి: బూర



మోత్కూర్, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికలలో ధర్మం, ధనం మధ్య పోరాటం జరుగుతుందని బిజెపికి ఓటు వేసి ధర్మమును కాపాడాలని పార్లమెంట్ మాజీ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య కోరారు. సోమవారం మున్సిపల్ పరిధిలో బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక హైస్కూల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా, దేశం కోసం పోరాడుతుందని, 140 కోట్ల ప్రజల కుటుంబాల సంక్షేమానికి ప్రధాని మోడీ పోరాడుతున్నాడని అన్నారు. సంక్షేమ పథకాలు బిజెపి ప్రభుత్వం అందిస్తే, రాష్ట్ర ప్రభుత్వం తాము ఇస్తున్నట్లుగా పబ్లిసిటీ చేసుకుంటుందన్నారు.  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. బిఆర్ఎస్ గతం, కాంగ్రెస్ ఖతం, బిజెపి కే బ్రహ్మరథం పడుతున్నారని, కమలం గుర్తుకు ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించి మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి కారకులు కావాలన్నారు. బిఆర్ఎస్ కుటుంబ పాలన అని, కాంగ్రెస్ కుటుంబాల పాలన అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన అవినీతి, అరాచక పాలన అని అట్టి పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఢిల్లీలో లేదు, గల్లీలో లేదన్నారు. తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 8 శాతం ఉన్న ముస్లింలకు 14% రిజర్వేషన్ కల్పిస్తూ హిందువుల భవిష్యత్తును అంధకారంలో పడేస్తున్నాడని ఆరోపించారు. చాడ మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్నికల ఇన్ చార్జ్ డాక్టర్ సమత, జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, కూరాకుల వెంకటేశ్వరరావు, బొట్టు అబ్బయ్య, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, లింగాల శ్యాంసుందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ మనోహర్, తిరుమలేష్, అభ్యర్థులు, పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిగూడెంలో పాస్టర్ల సదస్సు




**మిర్యాలగూడ (వేములపల్లి)మేజర్ న్యూస్:**వేములపల్లిమండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలోని చర్చి ఆవర ణలో సోమవారం వేముల పల్లి మండల పాస్టర్ల సదస్సు ను పాస్టర్  బొజ్జ రాజు అధ్యక్ష తన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆ యనమాట్లాడుతూ యేసుక్రీస్తు చెప్పిన విధంగా ప్రేమ ,ఐక్యత, సేవ కలిగి ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ లుమధ్రిరాజు, యోహా ను, నతానీయేలు ,ఏలియా, సమూయేలు, ఫ్రాన్సిస్  సుధాకర్, పౌల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల చెర్వు శిఖం భూములకు రక్షణ కల్పిస్తాం: తహశీల్దారు సరోజపావని



**మాడ్గులపల్లి మేజర్ న్యూస్:**మాడ్గులపల్లిమండలంచెర్వుపల్లి గ్రామ సమీపంలో ని గార్ల చెరువు శిఖం భూములను అక్రమరిజిస్ట్రేషన్ చేశారన్న ఆరోపణపై సోమవారం మాడ్గులపల్లి తహశీల్దారు సరోజపావని, నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పాండు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్, సర్వేయర్ రాము, గ్రామపాలన అధికారి ప్రశాంత్, లతో వెళ్లి చెరువు శిఖం భూములను పరిశీలించి  సర్వే చేపట్టారు. ఈ సందర్భం గా తహశీల్దార్ సరోజనపావని మాట్లాడుతూ చెరువుశిఖంలో ని సర్వే నంబర్ 507లో 252.05 గుంటలు విస్తీర్ణం కలిగి ఉండగా, సర్వే నంబర్ 477లో97.07 గుంటలు. విస్తీర్ణంలో బంచారాయి భూమి ఉందన్నారు.చెరువుశిఖంనకు సంబంధించి ఎఫ్ టిఎల్ దిమ్మ లు,నీటిలోమునిగి వుండగా, 477 బంచరాయి భూమిలో సైతం ఎక్కువ భాగం నీటిలో మునిగిఉందని ఆమె తెలిపారు.507 సర్వేనంబర్ చెరువు శిఖం లో ఎలాంటి రిజిస్ట్రేషన్ లు జరగలేదని,ఎండకాలంలో నీటిపారుదల ,రెవిన్యూశాఖ ల ఆధ్వర్యంలో జాయిం ట్ సర్వే జరిపిగార్లచెరువుశిఖంభూములకు రక్షణ కల్పిస్తామని ఆమె తెలిపారు.

## వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం చామ్లేడ్ గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పంచాయతన ఉమామహేశ్వర స్వామి దేవస్థాన ద్వితీయ వార్షికోత్సవం మరియు మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 13 నుండి 15 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ఫిబ్రవరి 13 (శుక్రవారం): ఉత్సవాల ప్రారంభం.ఫిబ్రవరి 14 (శనివారం): ఆలయంలో విశేష సామూహిక హోమాలు, రుద్ర హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయి.ఫిబ్రవరి 15 (ఆదివారం): మధ్యాహ్నం 12:00 గంటలకు ఉమా మహేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం, అనంతరం సాయంత్రం 5:00 గంట లకు పల్లకి సేవ, స్వామి వారి గ్రామ ఊరేగింపు వైభవంగా జరుగుతాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో  ఆలయ అర్చకులు  కొపోృజు నాగరాజు, వాల్ పోస్టర్లు దాత మోపూరి ప్రభాకర్,సర్పంచ్ గుండెబోయిన శారద కిరణ్ కుమార్ ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు మరియు గ్రామ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి.. గ్రామ అభివృద్ధికి పునాది



**మునుగోడు,మేజర్ న్యూస్:** మహిళల అభివృద్ధి గ్రామ అభివృద్ధికి పునాది అని ఇప్పర్తి సర్పంచ్ చీమల రాజు యాదవ్ అన్నారు.సోమవారం మండంలోని ఇప్పర్తి గ్రామంలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరైన సంఘ బంధం భవనం నిర్మాణానికి పాలక వర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా సంఘ బంధ భవనాలను ప్రభుత్వం మంజూరు హర్షణీయమన్నారు. గ్రామంలోని మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఆర్థిక సాధికారతకు సంబంధించిన అవగాహన సదస్సులు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, కుటుంబాలు బలపడితే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బండ లింగస్వామి, పాలకవర్గ సభ్యులు బొజ్జ మారయ్య, జిల్లా స్వామి, బొజ్జ సైదులు, గ్రామ శాఖ బొజ్జ మల్లయ్య, గ్రామ ప్రజలు నారగోని నరసింహ, ఆవుల శ్రీను, మద్ది చంద్రారెడ్డి, మేకల శ్రీను, బాతరాజు గోవిందు, బొజ్జ అంజయ్య, నక్కల గణేష్, సైదులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న వాకిటి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు వార్డులో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం మినీ మీటింగ్ హాల్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధితఅధికారులను ఆదేశించారు. జిల్లాలో పరీక్షల నిర్వహణకు 28 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6550 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6263 మంది మొత్తం 12813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు పరీక్ష కేంద్రాల్లో శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను,వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు .పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదన్నారు .పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ,భువనగిరి ఆర్డీఓ కృష్ణా రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మోహన్ రావు, అధికారులు పాల్గొన్నారు.

# కొలుపు వివేకానందని గెలిపించాలని వార్డులో ఇంటింటి ప్రచారం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భువనగిరి మున్సిపాలిటీ 6వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి కొలపుల వివేకానంద ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకలు క్యామ మల్లేష్ అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం 6వ వార్డు అభ్యర్థి వివేకానంద ని గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు బిఆర్ఎస్ సిపిఎం పార్టీలు ప్రజలకు అండగా ఉంటాయని అప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమే తప్ప ఈ రెండు సంవత్సరాలు కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని 6వ వార్డు అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ , బిఆర్ఎస్ రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులుకొలపుల అమరేందర్ నాయకులు జనగాం పాండు,వార్డు మాజీ కౌన్సిలర్ పాండు, జిల్లా నాయకులు మాయ కృష్ణ, దయ్యాల నర్సింహా, సీపీఎం, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ప్రజా సేవే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న హామీ ఇచ్చారు. ప్రచారంలో చివరి రోజు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా తనను గెలిపించినట్లయితే ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థా పునర్నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, మరమ్మతులు లాంటి మౌలిక వసతులు, త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కార మార్గం చూడనున్నట్లు, ఒకటో వార్డు పరిధిలో కోతులు, కుక్కల బెడదను నివారించే ప్రయత్నం చేయనున్నట్లు, రోజువారి చెత్త సేకరణ, దోమల నివారణ చర్యలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు, మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు, బాలికల చదువుకు ప్రోత్సాహం, మహిళా స్వయం ఉపాధి సంఘాలకు మద్దతు గా ఉండను న్నట్లు, పెన్షన్ సమస్యలపై వెంటనే స్పందించనున్నట్లు, వికలాంగులకు ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేయనున్నట్లు, పేద,బడుగు, బలహీన వర్గాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం పై సహకారం, రేషన్,ఆధార్ కార్డు, ఓటర్ ఐడి సమస్యలపై పరిష్కారం తోపాటు, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయనున్నట్లు, ప్రతి వీధిలో మొక్కలు నాటును న్నట్లు, ప్రతి సమస్యపై తక్షణ స్పందన ఉండనున్నట్లు, కౌన్సిలర్ కార్యాల యం(సహాయ కేంద్రం) ఏర్పాటుచేసి ప్రజలతో నేరుగా సంబంధము కలిగి ఉంటానని కరపత్రం ద్వారా ఇంటింటికి ప్రచారం చేశారు. ఆడపిల్ల పుట్టిన వారికి 5016, ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఆడపడుచుల కట్నం కింద 5016లు అందించనున్నట్లు తెలిపారు. మోత్కూర్ అభివృద్ధి కోసం తమ విలువైన ఓటును ఒకటో వార్డు చేయి గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించగలరని కోరారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



**గుండాల, మేజర్ న్యూస్:** జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వెంకటరమణ రెడ్డి గుండాల మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా అమ్మకాలు బుకింగ్ ద్వారా ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రారంభం అవడంతో పలు ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడి రైతులతో ముఖాముఖి మాట్లాడారు జిల్లాలో సరిపడా యూరియా అందుబాటులో ఉందని ఫెర్టిలైజర్ యాప్ లో బుకింగ్ ద్వారాయూరియా కొనుగోలుచేసుకోవచ్చని సూచించారు. యూరియా అమ్మకాలలో ఎటువంటి ఇబ్బంది కలగకూడదని ఎరువుల దుకాణాల డీలర్లను మరియు సొసైటీ సిబ్బందిని సందేశించారు. తనిఖీలో ఏడీఏ శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి సూరజ్ కుమార్ పాల్గొన్నారు.

# లక్‌పతి దీదీ డిజిటల్ అజీవిక రిజిస్టర్ పై శిక్షణ




గరిడేపల్లి, మేజర్ న్యూస్:స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి డిజిటల్ రిజిస్టర్లు కీలకమని లక్ పతి దీదీ లక్ష్యసాధనలో దోహదపడుతుందని అడిషనల్ డి ఆర్‌డి ఓ సురేష్ అన్నారుమండల కేంద్రమైన గరిడేపల్లి సంఘ మిత్ర భవన్లో సోమవారం గరిడేపల్లి, పెన్‌పహాడ్ మండలాల ఏపీఎం,సీసీ, విఓఏ, ఎంఎస్ సిబ్బందికి 'లక్‌పతి దీదీ -- డిజిటల్ అజీవిక రిజిస్టర్'పై ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో డిజిటల్ రిజిస్టర్లు అమలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. డిజిటల్ విధానంలో అజీవిక వివరాల నమోదు, బ్యాంక్ లింకేజీ, ఆర్థిక పారదర్శకతపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో ఐబి డి పి ఎం బెనర్జీ, బ్యాంక్ లింకేజీ డీపీఎం లక్ష్మీనారాయణ, గరిడేపల్లి, పెన్‌పహాడ్ మండలాల ఏపీఎంలు అజయ్ నాయక్, అంజయ్య, సీసీలు సైదులు, పద్మావతి, వెంకన్న, విజయలక్ష్మి, సుజాత, దుర్గ, స్రవంతి, ఆశ, సరిత, వెంకటేశ్వర్లు, మమత, విజయ, సర్వయ్య, కర్ణాకర్, వీరబాబు,

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి: ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సోమవారం భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9,8,5,2,33 వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్క పేద ప్రజలకు 6 గ్యారంటీ పథకాలు అందజేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక భువనగిరి మున్సిపాలిటీ ని అభివృద్ధి జరిగిందని వేరే పార్టీని గెలిపిస్తే మున్సిపాలిటీలో అభివృద్ధి జరగదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే భువనగిరి మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు అదేవిధంగా ఓటర్ల తో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజు గౌడ్ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి ఆర్డీవో సూర్యనారాయణ



**కోదాడ, మేజర్ న్యూస్:** పదో తరగతి పరీక్షా ఫలితాలలో మరుగైన ఫలితాలను సాధించాలని ఆర్డీవో సూర్యనారాయణ కోరారు. సోమవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశం లో రెవిన్యూ డివిజన్ అధికారి ఆర్ సూర్య నారాయణ పాల్గొని మాట్లాడినారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని, అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాజిద్ అలీ, మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, కోదాడ మండలం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మగా చెబుతున్నా.. ఆకలి-దాహం కన్నా మాకు ప్రజా సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం

**1,100 కోట్ల రూపాయలతో కోదాడను అభివృద్ధి చేస్తున్నా**

**రూ. 400 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**

**35 మంది కౌన్సిలర్లను నా చేతికి ఇవ్వండి..**

**ఓట్లు అడిగే హక్కు మాకే ఉంది**

**ఒక్క బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన ఉపయోగం ఉండదు**

**చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి**

**మీ హెల్ప్ జరూర్ అంటూ ఓటర్లకు విజ్ఞప్తి**



**కోదాడ, మేజర్ న్యూస్:** అమ్మగా చెబుతున్న తల్లిదండ్రులు తిన్న తినకున్న పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టి, ఉన్నతవంతులుగా ఎదగాలని కష్టపడి ఎలా చదివిస్తామో, అదేవిధంగా ఆకలి -దాహం కన్నా మాకు ప్రజాసం క్షేమం- అభివృద్ధి ముఖ్యమని, అందుకే చేతులు జోడించి అడుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 35 వార్డు లు గెలిపించి నా చేతికి ఇవ్వాలని, మీ బావొ గులు, మీ అభివృద్ధి చూసుకునే బాధ్యత నాది అని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి ఉద్వేగ భరితంగా మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి పొద్దు పోయాక 34 వ వార్డులో, చివరి రోజు సోమవారం 28, 24, 25 వార్డులలో ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి భారీగా హాజరైన మహిళలను యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ హెల్ప్ జరూర్ అంటూ కోదాడ పట్టణంలోని సుమారు 1100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మంజూరయ్యాయని అందులో కొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని, ముఖ్యంగా కోదాడ పట్టణంలో డ్రైన్ ఏది అనేది పైకి కనిపిం చకుండా ఉండేందుకు 400 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూర అయిందని సంవత్సర కాలంలో అది పూర్తి అవుతుందని డ్రైనేజీ సమస్య అనేది ఒక ప్రజలకు కనిపించదని అన్నారు. ఇప్పటికే తెచ్చిన నిధులతో పాటు మరిన్ని నిధులు తెచ్చి ఉపయోగపడాలంటే అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గెలవాలని అన్నారు. ప్రతిపక్షం వాళ్ళు గెలిచిన ఉపయోగం ఉండదని అన్నారు. ప్రభుత్వం మనది రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి ఎమ్మెల్యేగా నేను ఉన్నట్లే వార్డు కౌన్సిలర్ కూడా మన పార్టీ వాళ్లు అయితేనే పనులు బాగా జరుగుతాయి అన్నారు. యువకులు నిరుద్యో గుల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మా అభ్యర్థు లను గెలిపించండి వార్డులో ఏ సమస్య ఉన్న వారి ద్వారా నా దృష్టికి తీసు కొస్తే పరిష్కరించే బాధ్యత నాది అన్నారు. 28వ వార్డులో 28వ వార్డులో అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ అడిగిన అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అధికారంలో లేని వారి మాటలు నమ్మి అభివృద్ధి దూరం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, ఒంటి పులి వెంకటేష్, మధు, సుందరి వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్: యాద్రాది అనుబంధ ఆలయం శివాల యంలో శ్రీ పర్వత వర్దిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పుర స్కరించుకొని ప్రత్యేక పూజలు..యాద్రాది కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్దిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభి షకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలశీకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 11 నుండి 13 వరకు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలోని నాలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య,ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఇందులో భాగంగా గ్రామపంచాయతీ పాలకవర్గం శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆల యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తజనులందరూ సకటుంబంగా విచ్చేసి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆల్వ లింగారెడ్డి,ఆల్వా పుష్పమ్మ - బాల్ రెడ్డి, దేశం శ్రీనివాస్ గౌడ్, దాసరి నాగలక్ష్మి - కృష్ణ నూనె అమృత రాములు,ఎండి రేష్మ-ఉస్మాన్ దేవాలయం మాజీ చైర్మన్ వాకిటి బసవ రెడ్డి,పార్టీ నాయకులు ఆల్వ రవీందర్ రెడ్డి, జమ్మిగారి సత్యనారాయణ, బొమ్మగోని విజయ్ గౌడ్, గోరకంటి వేణు,నూనె భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై సమీక్షా సమావేశం



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 70% మార్కుల తోటి 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తహసిల్దార్ రెమిడాల ధ్రువ కుమార్, మండల అభివృద్ధి అధికారి గిరిబాబు లు అన్నారు, సూర్యాపేట జిల్లా కలె క్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశా లల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి ఎం గురవయ్య అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో చిలుకూరు మండల తహసిల్దార్ రెమిడాల ధ్రువ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గిరిబాబు లు పాల్గొని మాట్లాడుతూ చిలుకూరు మండలాన్ని ఉత్తీర్ణత శాతం లో జిల్లాలో టాపర్ గా నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు, ప్రతి విద్యార్థి 70% మార్కులుతో విజయం సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఏ, కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివకుమారి, హనుమంతరావు, గౌసుద్దీన్, కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.

## ఫెసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పరిశీలన



**ఆలేరు, మేజర్ న్యూస్:** సోమవారం ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు పరిశీలించారు. ఎన్నికల విధులు కేటాయించ బడిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియో గించు కునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందర్శించారు. ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ వార్డుకా వార్డుల వారీగా బ్యాలెట్ పేపర్లు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సోమవారం సాయంత్రం కల్లా ముగుస్తుందని తెలిపారు. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్యన కౌం టింగ్ హాల్ కు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ లు,అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీర్ల అయిలయ్య, సినీ హీరో సుమన్



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి ప్రముఖ సినీ హీరో సుమన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటు వేయాలని ప్రజలను కోరారు. సినీ హీరో సుమన్ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన సందడితో ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో ప్రచారం విజయవంతంగా సాగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి: మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే వార్డుల్లో అభివృద్ధి జరుగుతుందని సమస్యలపై నిరంతరం పోరాటం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట మున్సి పాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఆ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దండబోయిన మమతా అనిల్ యాదవ్ కు మద్దతుగా ప్రచార నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె ప్రశాంత్ నగర్ ఇంద్ర కాలనీ పాతగుట్ట ప్రాంతాల్లో ఇంటిం టికి తిరుగుతూ ప్రచార నిర్వహించారు. దండబోయిన అనిల్ యాదవ్ గతంలో కౌన్సిలర్ గా అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. వారి సేవలను గుర్తించి దండబోయిన మమత అనిల్ యాదవ్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలను పలకరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట టిఆర్ఎస్ పార్టీ దండబోయిన మమత అనిల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం ఖాయం

**- బిఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేస్తే మోరీలో వేసినట్టే**
**-రాష్ట్రంలో మున్సిపల్ స్థానాలన్నీ కాంగ్రెస్ పార్టీ వశం అవుతాయి**
**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశాెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ వశం చేసుకుంటున్నదని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి, ఇన్చార్జి మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి, తిరుమలగిరి చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షో లో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ పూర్తిస్థాయిలో అప్పులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తూ, వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపిలోకి ఓటు వేస్తే మోడీలో వేసినట్లే అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 120 మున్సిపల్ స్థానాల్లో, అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రైతులు భారత దేశంలోనే అత్యధిక పంట సాగు విస్తీర్ణం లోకి వచ్చినట్లు తెలిపారు. కొంత మంది కాంగ్రెస్ పార్టీని విమర్శించే పనులు పెట్టుకొని వార్తల్లోకి వస్తున్నారని వారిని వారి మాటలను నమ్మవద్దని హెచ్చరించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పిసీసీ నాయకురాలు రవళి, పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ , జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, మున్సిపల్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



చిట్యాల,మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగా 2,8 వార్డుల లో సోమవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులు జడల పూలమ్మ మల్లయ్య,కుక్కల మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్నమల్లయ్య,పాటి నర్సిరెడ్డి, గుడిపాటి లక్ష్మీనరసింహ,పల్లపు బుధుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం



**అడ్డగూడూరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో మండల యువత ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రమును యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మేకల పవన్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ నెల 14 ,15, 16, జరిగే కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై క్రీడోత్సవాలను ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెశీ ల విద్యాసాగర్, చేడే మహేందర్, అడ్డగూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి, బాలెశీల మల్లయ్య, పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, బాలెశీల బాబు, నరేష్, లక్ష్మణ్, బాబు, తదితరులు పాల్గొన్నారు. మీయొక్క టీం నమోదు కొరకు ఈ కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ మేకల పవన్ 93 91 58 16, కోక ఉమేష్ 70 130 66 021, పోలేపాక ఉపేందర్ 9640 3029 40, పెరుమాండ్ల నిఖిల్ 8341276039, ఈ నెంబర్లకు ఫోన్ చేసి మీయొక్క టీం పేరు నమోదు చేయించుకోగలరు. ప్రథమ బహుమతి: 30,116/- , ద్వితీయ బహుమతి:25,116/-, తృతీయ బహుమతి: 15,116/-, చతుర్థి బహుమతి:10,116/- అందజేయనున్నారు.

## సంఘ బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన



**చివ్వేంల,మేజర్ న్యూస్:**మండల పరిధిలోని గుంజాలూరు గ్రామంలోఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద పది లక్షల రూపాయల వ్యయంతో మంజూరు అయిన సంఘ బంధం నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్, బొల్లికొండ సైదులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాల అభివృద్ధికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలి కోరారు .ఈ కార్యక్రమంలోపంచాయతీ రాజ్ ఏఈ రాహుల్, వార్డ్ సభ్యులు పెదపోలు చందన వీరయ్య గౌడ్, కొనకంచి మల్లయ్య, కొప్పు సైదులు, బొల్లికొండ దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుంకరి గురవయ్య, దొనకొండ వీరయ్య, కాంగ్రెస్ మండల యువజన నాయకులు దొనకొండ మహేష్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ సంగిరెడ్డి లింగారెడ్డి,కొప్పు వీరస్వామి, కొప్పు భద్రాద్రి, యక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి, ఐతరాజు రామ్మల్లు,కొనకంచి శ్రీను,పెదపోలునారాయణ,వడ్లకొండ హరీష్,కొప్పు శ్రీను, సంఘ బంధం లీడర్లు కొనకంచి అంజమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి ,వివికే మయూరి, మహేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత




**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో విపిఎల్ క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయపాక భాస్కర్ తన తండ్రి గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం మొదటి బహుమతి 10వేల రూపాయలు రెండవ బహుమతి 5వేల రూపాయలు అదేవిధంగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై మొగ్గుగ్గు చూపాలని దాంతో శరీరం దృఢత్వంతో పాటు మానసికఉల్లాసం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా కొండూరు మల్లేష్ గౌడ్ (మహర్షి మోడల్ హై స్కూల్) కరస్పాండెంట్ 10 వేల విలువ చేసే షీల్డ్ లను క్రీడాకారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై మొగ్గుగ్గు చూపాలని దాంతో శరీరం దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీ నారాయణ,ఉప సర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ,మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ ముదిరాజు,గౌటి మల్లికార్జున్,వెల్లంకి సంతోష్ రెడ్డి,ఎలిజాల బాలరాజు గౌడ్,ఇటికాల నవీన్,చిలుగురాజు విజయ్,పెద్దరాముల శ్రీ కాంత్, దాతల సహకారానికి వెంకిర్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆర్గనైజర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రమా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స
### మహిళ కడుపులో నుంచి 2 కిలోల కణతి తొలగింపు




మిర్యాలగూడ,మేజర్ న్యూస్:మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ లోని రమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఓ మహిళకు డా. రమాదేవి అరుదైన శస్త్ర చికిత్స చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రమాదేవి అరుదైన శస్త్ర చికిత్స వివరాలను సూర్య ప్రతినిధి కి వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన మునావత్ కవిత అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పి తోఆసుపత్రికివచ్చిందని,వైద్య పరీక్షలలో ఆమె కడుపులో భారీ సైజులో కణతి ( ఓవరన్ సిస్టో)ఉన్నట్లుగుర్తించామన్నారు.అనంతరం మత్తు డాక్టర్ గీత పర్యవేక్షణలో హుటా హుటిన అదునాతన యంత్ర పరికరాల సాయంతోఆమెకు శస్త్ర చికిత్సనిర్వహించిమహిళ కడుపులో నుంచి 2 కిలోల కు పైగా ఉన్న భారీ కణతిని తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోగి క్షేమంగా ఉన్నారని, కార్పొరేట్ఆసుపత్రి కి ధీటుగా అదునాతన వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ రమా దేవి పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణం, పరిసర ప్రాంతాలలోని ప్రజలకు అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య పరికరాలతో ఆధునిక వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## లక్‌పతి దీదీ రిజిస్టర్ పై ఐకేపీ సిబ్బందికి శిక్షణ: టిఓటి టీం డీపిఎం మోహన్ రెడ్డి



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:**మాడ్గులపల్లి..వేములపల్లి మండలాలకు చెందిన ఐకేపీ సిబ్బందికి లక్ పతి దీదీ రిజిస్టర్ కార్యక్రమం పై2 రోజుల శిక్షణను సోమవారంమొదటి రోజు ఉమ్మడి శిక్షణను ఎంఎస్ కార్యాలయం మాడ్గులపల్లి లో నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో మాడ్గులపల్లి- వేములపల్లి మండలాల విఓఏ.సీసీ, కంప్యూటర్ ఆపరేటర్ లకు లక్పతి దీదీ రిజిస్టర్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది.రెండు మండలాల నుంచి హాజరైన సిబ్బందికి జిల్లా నుంచివచ్చిన టిఓటి టీం శిక్షణను అందించడం జరిగింది.౨ ండవ రోజు ఎవరి మండలాలలో వారు వర్క్ షాప్ లో నిర్వహించుకోవడం జరుగుతుందని,స్వయం సహా యకసంఘాలలోనిమహిళలకు సమస్యలకుపరిష్కారం,ఆదాయం మిగులు ఆదాయం లక్ష రూపాయలు చేయుటకు జీవనపాదన అభివృద్ధి చేసి పదవిఆదాయకార్యక్రమాలను రూపొందించి మహిళలతో ఆర్థికఅక్షరాస్యతనుపెంపొందించటమే లాక్ పతి దీదీ కార్యక్రమ ఉద్దేశ్యమని జిల్లాటిఓటి బృందం డీపీఎం మోహన్ రెడ్డి,.ఇంచార్జి డీపీఎం సోమయ్య,లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాటిఓటి బృందం డీపీఎం మోహన్ రెడ్డి,.ఇంచార్జి డీపీఎం సోమయ్య, సీసీ సురేందర్, మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల ఏపీఎం లు మధుసూదన్, లక్ష్మి,సీసీ లు విఓఏ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

# బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు





**కోదాడలో గ్రీన్ ట్రిబునల్ కోర్టు నోటీసులకు ప్రభుత్వం సమాధానం ఇస్తుంది**

**అర్హత ఉండి రేషన్ కార్డులు,ఇండ్లు, పింఛన్లు, రాని వారందరికీ ఇప్పించే బాధ్యత నాది**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని**

**18, 13,24, 25, 10 వార్డులలో విస్తృత ప్రచారం**

**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడ పెద్ద చెరువు ను ఆక్రమణ చేసి ఇల్లు నిర్మించారని మద్రాసు గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు 12, 23, 24, 25 వార్డుల పరిధిలో372 మందికి ఇచ్చిన నోటీసులకు ప్రభుత్వం తరఫున సమాధానం ఇస్తామని, బాధితులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ఒక్క ఇంటి ఇటుక కూడా ముట్టుకోనివ్వనని భారీ నీటిపారుదల, పౌరసరఫాలక శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు సోమవారం ఉదయం 8 గంటల నుండి మున్సిపాలిటీలోని 18,13,24,25, 10 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ప్రచార నిర్వహించారు. క్రిమినల్ కోర్టు నుండి నోటీసులు రావడానికి గత ప్రభుత్వ పాలకుల కారణమని ప్రజలకు వివరించారు.అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇండ్లు లేని అర్హులందరికీ ఇల్లు కట్టించి ఇస్తామని, స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, స్థలం లేని వారికి వేరే చోట స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని అన్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య పింఛన్లు అర్హత ఉండి రాని వారందరికీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇచ్చే బాధ్యత తీసుకుంటారని అన్నారు. ఎర్రగుంట వాగు నుండి చెరువులో కలిసే వాగుకి సైడ్ వాళ్ల నిర్మాణం చేపిస్తామని అన్నారు. అదేవిధంగా 13వ వార్డులో లో వోల్టేజి సమస్య పరిష్కరిస్తానని,మున్సిపాలిటీ మంచినీరు రాని ప్రాంతాలకు పైప్ లైన్ ఏర్పాటు చేసి అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కానుకగా ఇవ్వాలని కోంరారు. అక్కడనుండి కొమరబండ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ కొమర మండలం కాంగ్రెస్ అభ్యర్థి సంపేట రవి గౌడ్ ను గెలిపిస్తే అభివృద్ధి తో కొమరబండ రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. స్థానికల విజ్ఞప్తి మేరకు కొమరబండ నుండి వాయాల సింగారం,రత్నవరం వెళ్లే డొంకకు రోడ్డు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగా రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, అంబటికర శ్రీనివాస్, కందర బోయిన వీరస్వామి, మైస రమేష్ వేలాద్రి అంబడి కర వెంకటేష్, తో పాటు అభ్యర్థులు సంపేట రవి గౌడ్, చలపతి శివ, గురుమూర్తి మానస, ఆదెమ్మ సైదబాబు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భూక్యా కౌసల్య కు మద్దతుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.అబద్దాలతో అసత్యపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతోని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వాటి ద్వారా అందుతున్న లబ్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కోతి గోపాల్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్, కస్పరాజు రమేష్, ఉగ్గం బుచ్చి రాములు, భూక్య మహేష్,అశోక్, బలెంల ఉప్పలయ్య, విజయ్, రవి, సతీష్, బాబు, కౌసల్య, జ్యోతి, ధనమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరిస్తే అభివృద్ధి చేస్తా

**కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**



చండూర్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ 2వ వార్డ్ అభ్యర్థి అన్నెపర్తి యాదగిరి ప్రచారపర్వంలో మొదటి నుండి చురుకుగా ముందుంటూ ప్రతి కుటుంబాన్ని ప్రతి ఓటరుని కలుస్తూ వార్డు సమస్యలు వివరిస్తూ, తనకు ఆ సమస్యలు పరిష్కరించే శక్తి ఉందని చదువుకున్న వ్యక్తిగా ప్రతి విషయం పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజలతో ఆత్మీయ సంభాషణ చేస్తూ ఆకట్టుకుంటున్నారు. గతంలో ఇదే వార్డు లో పోటీ చేసి ఓడిపోవడం, పదమూడేండ్లుగా ప్రజా క్షేత్రంలో అనేక సమస్యలపై పోరాటం చేసిన సుధీర్ఘ అనుభవం ఉండటంతో ఈ సారి ప్రజలు ఆయనకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు. ఆయన వెంట యువకులు ప్రచారం చేస్తూ కమలం గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నారు. కులమతాలకు పార్టీలకు అతీతంగా అందరూ, ఎక్కడైనా మాట్లాడగలిగే పనిచేయగలిగే శక్తి ఉన్న యాదగిరి ని ఆశీర్వదిస్తున్నారు. సహనం, నిజాయితీ, నిబద్ధత, ఉన్న వ్యక్తిగా గుర్తింపు ఉన్న విద్యావంతుడు కావడంతో అన్నెపర్తి యాదగిరి విజయభావుటా ఎగరేయటం . ఖాయమని ఆశ భావం వ్యక్తం ఖాయమని

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులనే గెలిపించాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం భువనగిరి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 1,15, 16,3,4వ వార్డులలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు వల్లబోజు స్వరూప నర్సింగరావు ను రజియారహమాన్ ను జంగిర్ ను ఎండి తాజుద్దీన్,ను పాల్ తీయ వెంకటేష్ నాయక్,ను బీరబోయిన స్వాతి హరీష్,ని గెలిపించాలని వార్డులోని ప్రజలను కోరారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల కాలంలో భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో నిధులు తీసుకొచ్చి సిసి రోడ్లు కానీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు కానీ రోడ్డు వెడల్పు కార్యక్రమాలు కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఈసందర్భంగా అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు



## ట్రంప్,నరేంద్ర మోడీల దిష్టిబొమ్మల దగ్ధం



**చిట్యాల,మేజర్ న్యూస్:** కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మోడీ తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం చిట్యాల మండల కేంద్రంలోని వెంకటాపురంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాన మంత్రి మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు . ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు సాగిలపడుతూ భారతదేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్న మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు అందకుండా చేయడం విద్యుత్ సవరణ చట్టం, విత్తన సవరణ చట్టం, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరించడం వంటి ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో రైతులు కూలీలు కార్మికులతో పాటు సమస్త ప్రజానీకం పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి శ్రీనివాస్ ,లడే రాములు, నర్సిరెడ్డి, మహేష్, సత్యనారాయణ, కిరణ్,శేఖర్, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పూర్తి మద్దతు మాకుంది



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** 11 వార్డు రాయన్ గూడెం ప్రజల పూర్తి మద్దతు మాకుంది అని స్వతంత్ర అభ్యర్థి ఎల్గూరి ఇంద్ర వీరయ్య అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం 11వ వార్డులో చివరి రోజు ప్రచారం విస్తృతంగా చేశారు. సందర్భంగా మాట్లాడుతూ.వార్డులోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాది మంది ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని కు ఎల్గూరి ఇంద్ర కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఓటర్ల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే ఎల్గూరి ఇంద్ర విజయం ఖాయమని స్థానిక నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని, తన ఎన్నికల గుర్తు అయిన పండ్ల బుట్ట గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

## 14వవార్డు లో హోరెత్తిన ప్రచారం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లి 14 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంతంగి దశరథ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రచార ర్యాలీ విజయవంతమైంది. వార్డులోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాది మంది ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని పంతంగి దశరథ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ ఫ్లాగ్ మార్చ్..

### పోలీస్ రికార్డ్స్ లో ఎక్కవద్దు..
### సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య.

**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి రాజీవ్ నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, తులసమ్మ హోటల్ ప్రాంతం, ముత్యాలమ్మ గుడి ప్రాంతం, సీతారాంపురం, మామిళ్లగడ్డ కాలనీలలో సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నికల నియమవాలని పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట మున్సిపాలిటీ కేంద్రం మున్సిపాలిటీలో విలీన గ్రామాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల ద్వారా స్థానిక పౌరులలో ఓటర్లలో ఎన్నికల నియమాలు పట్ల అవగాహన కలుగుతుందని నమ్మకం భరోసా ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని ఇన్స్పెక్టర్ కోరారు. ఎవరైనా ఎన్నికలవేళ తగాదాలు పెట్టుకున్న గొడవలు పడ్డ ఎన్నికల సంబంధ కేసుల్లో ఒకసారి చిక్కుకుంటే



ఎన్నికలు వచ్చే ప్రతిసారి పోలీస్ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎవరు కూడా ఎన్నికల సమయంలో ఎన్నికల తగాదాలలో పోలీసు రికార్డులోకి ఎక్కకూడదని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటును స్వేచ్ఛగా వినియోగించు కోవడానికి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు ఏడుకొండలు, సాయిరాం, ఐలయ్య, శివతేజ మహేందర్ నాథ్, వెంకన్న, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కోదాడ మున్సిపాలిటీలో గులాబీ జెండాదే విజయం



**కోదాడ,మేజర్ న్యూస్:** రేపు జరగనున్న కోదాడ మున్సిపాలిటీ ఎన్నికలలో గులాబీ జెండా దే విజయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు సోమవారం పలు వార్డులలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. బారాస పాలనలోని కోదాడ పట్టణం అభివృద్ధి జరిగిందని,తాము మంజూరు చేయించిన పథకాలను కాంగ్రెస్ వాళ్లు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాబోయే ది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు మాత్రమే అధికారంలో ఉంటుందని, బారాస కౌన్సిలర్ అభ్య ర్థు లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్ .కె నయీమ్, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, మాజీ ఎంపీపీ కవితా రెడ్డి, పలువార్డుల అభ్యర్థులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికార పార్టీమాయ మాటలకు మోసపోకండి

### నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య



**చిట్యాల,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు మోసపోకుండా, గత ఐదు సంవత్సరాలలో మేము చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో చిట్యాల మున్సిపాలిటీకి 45 కోట్లు మంజూరు చేశాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారని , ఎన్నికల సందర్భంలో మాత్రమే బతుకమ్మ చీరలు ,రేషన్ కార్డులు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని అభివృద్ధి విషయాలు మాట్లాడ లేక వ్యక్తిగత జీవితాల పై దూషణలకు దిగుతున్నారని తెలిపారు. మేం మంజూరు చేసిన నిధులతో శంకుస్థాపనలు చేయడమే తప్ప వారు చేసింది శూన్యమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో చిట్యాల మున్సిపల్ లో తాను చేసిన అభివృద్ధి పనులను చూసి ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజల కు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెల లింగస్వామి, పార్టీ నాయకులు జడల సంతోషి ఆది మల్లయ్య, రుద్రవరం భిక్షం, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల సమగ్ర అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల పట్టణ సమగ్ర మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లా, చిట్యాల మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక కనకదుర్గ కూడలిలో చివరి రోజు సోమవారం జరిగిన సభలో మాట్లాడారు. చిట్యాలలో 12 కు 12 వార్డులు గెలిపించి పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలు పునిచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని కీలక హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే వ్యక్తిగా గుర్తింపు పొందుతానని స్పష్టం చేశారు. చిట్యాలను ఆదర్శంగా తీర్చిది ద్దుతానన్న ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సవా లను స్వీకరిస్తూ... రెండున్నర సంవత్సరాల్లో ఏఏ పద్దుల కింద ఎన్ని కోట్లు నిధులు సాధించానో జీవోలు, లెక్కలతో సహా నిరూపిస్తానన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మటం లేనందునే అబద్ధపు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని వేముల విమర్శించారు.ఈ కార్యక్రమంలో 12 వార్డు ల అభ్యర్థుల తో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, పాటి మాధవ రెడ్డి,మారగోని ఆంజనేయులు, బెల్లి సత్తయ్య,పాటి నర్సిరెడ్డిపాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన పనులను నిరంతరం చేపడతాం

### వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:**గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన పనులను నిరంతరం చేపడతాం అని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి అన్నారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొంపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం రాత్రి గ్రామ సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ, తన సోదరుడు గ్రామ ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,పాలక వర్గం సభ్యులతో కలిసి పరిశీలిం చారు.గ్రామపంచాయతీ కార్యాలయం నుండి శివాలయం వరకు సుమారు ఒక కిలోమీటర్ దూరం రోడ్డుకు ఇరువైపుల మొరం (మట్టి) పోసి దాదాపు 40 అడుగుల వెడల్పుతో రహదారిని విస్తరించడంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్య వంతంగా ప్రయాణం చేయాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు తెలి పారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి పనులే మొదటి ప్రధాన లక్ష్యమన్నారు.ఆయన వెంట కొంపల్లి సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ, ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు జాల నరసింహ,గ్రామస్తులు సంకు శంకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అలరించిన ఎన్ఎస్ఎస్ సాంస్కృతిక కార్యక్రమాలు..

### ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు వైద్య సేవలు అందించిన వైద్య సిబ్బంది..

**కనగల్, మేజర్ న్యూస్:** నల్లగొండ ఎన్జీ కళాశాల ఆధ్వర్యంలో కనగల్లు గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం సోమవారంతో ఆరో రోజు జరిగింది. ఇందులో భాగంగా వివిధ వేషధారణలతో గ్రామంలోని రచ్చబండ దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అంతకు ముందు పాఠశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు కనగల్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వైద్య సేవలను అందజేశారు. విద్యార్థులకు బిపి, షుగరు, క్షయ వ్యాధి, కుష్టి వ్యాధి తదితర వ్యాధులపై పారామెడికల్ అధికారి వివరిం చారు.ఎంపీడీవో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. వ్యక్తిగత వికసం విద్యార్థులకు తెలియపరిచారు. సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ యువత సేవా దృక్పథం కలిగి ఉండి సమాజాన్ని మార్చాలన్నారు. మా గ్రామానికి వచ్చేసిన విద్యార్థులకు ఎప్పటికీ మా ఊరు గుర్తుంచుకుంటదని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో ప్రోగ్రాం ఆఫీసర్లు అనిల్ కుమార్, మల్లేష్, ప్రిన్సిపల్ ఉపేంద్ర,




వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, పాల్గొన్నారు.

## 10 ,11 తేదీల్లో అన్ని విద్యాసంస్థలకు సెలవులు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్

నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయా మున్సిపాలిటీల పరిధిలోని విద్యాసంస్థలన్నింటికీ ఈనెల 10, 11 తేదీలలో 2 రోజులు స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని విద్యాసంస్థలకు ఇది వర్తిస్తుందని ఆయన తెలిపారు.అలాగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు వినియోగించుకుంటున్న అన్ని విద్యాసంస్థలు, ప్రభుత్వ భవనాలకు, ఇతర పబ్లిక్ బిల్డింగ్స్ అన్నింటికీ పోలింగ్ ముందు రోజైన ఫిబ్రవరి 10, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు.